జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 26-8-2025 పేజీలు : 9

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తంగళ్ళపల్లి ఆగస్టు 25: (ప్రజాజ్యోతి)**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే.. సిరిసిల్ల వైపు నుంచి సిద్దిపేట వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కొంగర నరేష్ 32 ను సిద్దిపేట నుంచి సిరిసిల్లకు వస్తున్న బొలెరో వాహనం వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నరేష్ తల పగిలి తీవ్ర గాయంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల నుండి వివరాలు సేకరిస్తున్నారు.

# తీరని యూరియా కష్టాలు

- సహకార సంఘాల ఎదుట బారులు తీరుతున్న రైతులు
- టోకెన్లు ఇచ్చి పంపిణీ చేస్తున్న అధికారులు



**కరీంనగర్, ఆగస్టు 25:** పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం సోమవారం రైతులు బారులు తీరారు. ఉదయం నుంచి రైతులు సొసైటీ వద్ద వేచి ఉండగా, సాయంత్రం 410 బస్తాలతో యూరియా లోడ్ వచ్చింది. దీంతో ఒకసారిగా రైతులు ఎగబడడంతో తోపులాట జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సొసైటీ వద్దకు చేరుకొని రైతులను క్యూ లైన్లలో నిలబడేలా చూశారు. ఈ క్రమంలో రైతుల మధ్య తోపులాటతో సొసైటీలోని కౌంటర్ అద్దం పగిలిపోవడంతో సొసైటీలో పనిచేసే మహిళా ఉద్యోగికి స్వల్ప గాయమైంది. ఏవో భూమిరెడ్డి, ఏఈవో నిఖిల్‌రెడ్డి రైతులతో మాట్లాడి శాంతింపజేశారు. ఒక్కో రైతుకు రెండు బస్తాలు ఇవ్వడంతో మిగితా రైతులు వెనుతిరిగి వెళ్లిపోయారు.

సైదాపూర్: మండలానికి సోమవారం మూడు లోడ్‌ల యూరియా వచ్చింది. వెన్కేపల్లి విశాల పరపతి సహకార సంఘం ద్వారా బొమ్మకల్ గ్రామానికి 340 బస్తాలు, వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా 340 బస్తాలు, సైదాపూర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ద్వారా ఆకునూర్ గ్రామానికి 230 బస్తాల యూరియా వచ్చింది. రైతులు ఆయా సెంటర్ల వద్ద ముందుగానే క్యూలు కట్టారు. బొమ్మకల్ గ్రామంలో రైతులు చెప్పులు లైన్లో పెట్టారు. వ్యవసాయధికారులు, సొసైటీ సిబ్బంది చెప్పులను రైతులను లైన్లో నిలబెట్టారు. యూరియా రాగానే టోకెన్ల సిస్టం ద్వారా రైతులకు ఒకొక్కరికి ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు. చిగురుమామిడి: రాష్ట్ర ప్రభుత్వం సరిపడా యూరియా సరఫరాల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని సహకార సంఘం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. సోమవారం ఉదయం 500 మందికి రైతులు యూరియా కోసం కార్యాలయం వద్దకు వచ్చారు. అధికారులు కొంతమందికి పంపిణీ చేసి యూరియా అయిపోయిందని చెప్పారు. దీంతో యూరియా అందని 300 మంది రైతులు హుస్నాబాద్–కరీంనగర్ రహదారిపై రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. ఎస్సై సాయికృష్ణ అక్కడికి వచ్చి రైతులకు నచ్చజెప్పి మళ్లీ వచ్చే లోడ్ కోసం టోకెన్లు ఇప్పించారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

# స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- ఐక్యత తోనే అభివృద్ధి సాధ్యం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు



**సుల్తానాబాద్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గార్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్,వొద్ది ప్రసాద్ రావు లోకాపేట మాజీ సర్పంచు. కొక్కిరాల మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుల్తానాబాద్, ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్, మండలాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

మిగతా 4లో...

# దేశాన్ని విచ్ఛిన్నం చేసిన పార్టీ కాంగ్రెస్

- టీపీసీసీ ప్రెసిడెంట్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు
- బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు



**కోనరావుపేటబీ ఆగస్టు. 25(ప్రజా జ్యోతి):** దేశాన్ని విచ్చినం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో బీజేపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

మిగతా 3లో...

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ




**కోనరావుపేట: ఆగస్టు. 25. (ప్రజా జ్యోతి):**
ఈరోజు ప్రారంభించనున్న నిమ్మపల్లి క్రాస్ రోడ్డు వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవుతారని కోనరావుపేట గౌడ సంఘం మండల అధ్యక్షులు అబ్బసని శంకర్ గౌడ్ అన్నారు ఇట్టి ప్రారంభోత్సవానికి మండలంలోని గౌడ కుల బాంధవులు బీసీ కుల సంఘాలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు ఇందులో మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ దొంతర వేణి శ్రీనివాస్ గౌడ్ పొన్నం పరశురాములు గౌడ్ శ్రీకాంత్ గౌడ్ తాళ్లపల్లి తిరుపతి వికృతి మధుకర్ తదితరులు ఉన్నారు.

## స్వరూప ఉపాధ్యాయురాలుగా చేసిన సేవలు వెలకట్టలేనివి

**మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 25:**స్వరూప ఉపాధ్యాయురాలుగా చేసిన సేవలు వెలకట్టలేనివని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ కొనియాడారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామంలో గల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ సోమవారం రోజున పొందారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమెను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరిస్తూ ఆమె ఉపాధ్యాయురాలుగా చేసిన సేవలను పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘురాములు శ్రీనివాస్ మాధవి ఎంఆర్పీలు ఎస్ రమేష్ చంద్రకళ జే రమేష్ సి ఆర్ పి లు ఉయ్యాల వీరయ్య గౌడ్ కుంట కుమారస్వామి ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యలపై తహసిల్దార్ కు వినతిపత్రం

**కోనరావుపేట:ఆగస్టు. 25(ప్రజాజ్యోతి):**స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి కార్యక్రమంలో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో స్థానిక సమస్యలపై బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సర్పంచులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. అంతకుముందు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పోలీసులు చేరుకొని బిజెపి శ్రేణులను ఆడుకున్నారు. బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, మధు, వేల్పుల తిరుపతి,జలంధర్, తీగల జయశ్రీ,పురుషోత్తం రావు, జింక వెంకటి,రవీందర్ గౌడ్,మోహన్,రాములు, తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రెస్ మీట్ లు పెట్టుడు కాదు విద్యార్థులకు న్యాయం చేయండి

**ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు రావు**

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 25( ప్రజా జ్యోతి):**
సిరిసిల్ల పట్టణం ఉన్న ప్రభుత్వ పాఠశాల గీత నగర్ మరియు వెంకంపేట లో ఉన్న పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయి వర్షం పడితే కురుస్తున్నాయి ఎప్పుడు కూలుతుందో కూడా తెలియడం లేదు చిన్నారులు భయంతో చదువుతున్నారు విద్యార్థి నాయకులు ఎన్నిసార్లు అప్లికేషన్ ఇచ్చిన గాని కలెక్టర్ గాని డీఈఓ గారు గానీ స్థానిక అధికారులు కానీ స్పందించడం లేదు అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు గానీ స్పందించడం లేదు అలాగే ఇరుకు గదుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉంటున్నారు ఒకసారి పెద్దూర్ హాస్టల్లో కి వచ్చి చూసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ వారిని కోరుచున్నాను బీసీ హాస్టల్లో విద్యార్థులకు ఎలర్జీలు గజ్జి మొదలగు వస్తున్నాయి వేరే రూమ్ చూసి అక్కడికి షిఫ్ట్ చేయగలరు ఆది శ్రీనివాస్ మీరు వచ్చి ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచింది రుద్రంగి మానాల చందర్తి విద్యార్థులకు మీరు ఏం చేశారు ఒక పని చెప్పండి విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు మీరు ఎప్పుడైనా పట్టించుకున్నారా అని విమర్శించారు ఈ సమావేశంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పెల్లి రాజు రావు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూజం కార్తీక్ సాయి తేజ శివ సిద్ధార్థ్ మహేష్ గణేష్ విజయ్ మనోజ్ శివ శ్రీను ధనుష్ చరణ్ తదితరులు పాల్గొన్నారు




## కేటీఆర్ సేన కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడిగా ధర్మల రవి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 25:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన ధర్మల రవిని కేటీఆర్ సేన మండల అధ్యక్షుడిగా సోమవారం రోజున పందిళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన



సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నా ఎన్నికకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడికి టిఆర్ఎస్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.బీజేపీ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ చేపడుతున్న జనహిత యాత్రను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ గౌడ్, ఐటీ సెల్ ప్రకాశ్, ఉపాధ్యక్షులు బాలా గౌడ్, మహేష్ గౌడ్, కంచర్ల పరశురాములు, వంగల చందుపట్ల రాజిరెడ్డి, ఆంజనేయులు, రంజిత్ కుమార్, కిరణ్ నాయక్, వంగరాజు రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఏ. రాం నర్సింహారెడ్డి ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్**

**-గొల్లపల్లి రెడ్డి సంఘం భవనంలో మండపం నిర్వహకమిటీలకు సూచనలు**

**గొల్లపల్లి ఆగస్టు 25, ప్రజా జ్యోతి:**
జగిత్యాల జిల్లాలోని గొల్లపెల్లి మండలంలో జరపబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సాఫల్యంగా, ప్రశాంత వాతావరణంలో జరూపుకోవలని ఉత్సవ కమిటీలకు తెలిపారు జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనల మేరకు, గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో గణేష్ మండప నిర్వాహకులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మపురి సిఐ శ్రీ ఏ.రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని మండప నిర్వాహకులకు సూచించారు ముఖ్యంగా కరెంటు స్తంభాలు, తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలి తెలిపారు గణేష్ నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అందరూ సమన్వయం కలిగించి పనిచేయాలని సూచించారు.అలాగే ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మండప నిర్వాహకులు, భక్తులు పోలీసు శాఖతో పాటు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో గొల్లపల్లి ఎస్ఐ ఎం.కృష్ణసాగర్ రెడ్డి గ, విద్యుత్ ఏ ఈ పాల్గొని మండప నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుండి సుమారు 120 మంది మండప నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని సైకిల్ యాత్ర

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు 24:** పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని తువ్వ సతీష్ యాదవ్ ఆద్వర్యంలో సోమవారం సైకిల్ యాత్ర నిర్వహించారు. బసంత్ నగర్ నుండి పెద్దపల్లి కలెక్టరేట్ వరకు సైకిల్ యాత్ర కొనసాగించారు. అనంతరం జిల్లా కలెక్టరు కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రం అందజేశారు. పాలకుర్తి గ్రామ పంచాయితీ నుండి వేరుగా ఏర్పడ్డ బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం లేదని సతీష్ కలెక్టరుకు వివరించారు. వెంటనే నిధులు మంజూరు చేసి నూతన పంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని కలెక్టరును కోరారు. ఆయన వెంట మద్దతుగా మాజీ ఎంపీటీసీ పాత రవీందర్, వేల్పుల రాయమల్లు, గాండ్ల ప్రసాద్, కనుకయ్య, రాజ్ కుమార్, సంపత్, భరత్, ఎల్లయ్య, మంజుల, రజిత,సత్తమ్మ, భారతి,



రేణుక, మల్లమ్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ పంచాయితీ భవనం నిర్మాణానికి యాత్ర చేపట్టిన సతీష్ ను పలువురు అభినందించారు.

# రక్తదానంతో మరెందరికో ఉపయోగం

**ఎస్ఆర్ఆర్ లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):** దాది ప్రకాష్ మణి 18వ స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారిస్ సమాజ సేవ విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ, బ్రహ్మకుమారి స్థానిక సంచాలకులు బికే మనీషా, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కేశవరెడ్డి, రాధాకృష్ణా రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు ఉమ,ఎంఎల్ ఎన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు అర్జున్, తిరుపతి, రాజేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.శిబిరంలో 82 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహాలను నివృత్తి చేశారు.రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఎంతో మేలు చేస్తుందని



అన్నారు.కార్యక్రమ నిర్వాహకులు బ్రహ్మకుమారి సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేసిన పార్టీ కాంగ్రెస్

**-టీపీసీసీ ప్రెసిడెంట్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు**

**-బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు**

**కోనరావుపేటబీ ఆగస్టు.25(ప్రజా జ్యోతి):** దేశాన్ని విచ్చినం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో బీజేపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర మంత్రి బండి సంజయ్ పై టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, జనాలు నిలదీస్తుండే మహేష్ కుమార్ తీవ్ర అసహనానికి గురై కేంద్ర మంత్రి బండి సంజయ్ పై,బిజెపి ఎంపీలపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో బండి సంజయ్ బీసీ కాబట్టి బిజెపి అధ్యక్ష పదవి నుండి తీసేసారని చెప్పి, ఇప్పుడేమో బండి సంజయ్ దేశముఖ్,దొర అని ఎప్పుడు ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగారని అనడం సిగ్గుచేటని, ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్నో ఏళ్ల హిందువుల కల భవ్య రామ మందిరం నిర్మించి సనాతన ధర్మాన్ని కాపాడాడన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ పద్ధతిని పాటిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని, సనాతన ధర్మాన్ని నిర్వీర్యం చేయడం కులం పేరిట మతం పేరిట విభజించడమే కాంగ్రెస్ పార్టీ పాలసీ అని అన్నారు. బిజెపి పార్టీ రిజర్వేషన్స్ కు ఎప్పుడు వ్యతిరేకం కాదని, కాంగ్రెస్ పార్టీ దాదాపు 50 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా బీసీ బిడ్డను ప్రధాని చేయలేదని, బిజెపిలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీసీ ప్రధానిగా 11 ఏళ్లుగా సుపరిపాలన



అందిస్తున్నారన్నారు. ఎన్నికల్లో బీసీ బిడ్డను ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, 42 శాతం బీసీ రిజర్వేషన్స్ లో 10 శాతం ముస్లింలకు కల్పించి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, ప్రజల్లో వ్యతిరేకత రావడంతోనే ఏవో కారణాలు చెప్పి ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారన్నారు. ప్రజలంతా బిజెపి వైపే మొగ్గు చూపుతున్నారని రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త ఒక సైనికుని లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ, నాయకులు శేఖర్ పరమేష్,మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సురేందర్రావు, కౌన్సిల్ మెంబర్లు తిరుపతి ,రాకేష్ ,రామ్ తీగల రవీందర్ గౌడ్ జయ శ్రీ చందర్, మహేష్, మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంతోష్ బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తలపుల పుటలు పుస్తకం మిట్టపల్లి ప్రవీణ్ కి అంకితం

**బూర్ల వెంకటేశ్వర్లు. సుల్తానాబాద్, ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ



రచయితల వేదిక ఆధ్వర్యంలో జరిగిన బూర్ల వెంకటేశ్వర్లు రచించిన తలపుల పుటలు పుస్తకం సామజిక వేత్త బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ వారి సతీమణి స్వాతి గారికి అంకితం చేసారు, ఇట్టి కార్యక్రమంలో, బూర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిట్టపల్లి ప్రవీణ్ ఆత్మీయతకు, మంచి తనానికి,సేవతాత్పరతకు ఈ తలపుల పుటలు పుస్తకం అంకితం ఇస్తున్నానాన్నారు.. ఇట్టి కార్యక్రమం లో తే ర వే అధ్యక్షులు సి వీ కుమార్,నలిమేలా భాస్కర్, అన్నవరం దేవేందర్, నగునూరి శేఖర్, కలవకుంట రామకృష్ణ, కొండి మల్లారెడ్డి,ఇతర కవులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా మండలం అభివృద్ధి కాలేదు




**తంగళ్ళపల్లి ఆగస్టు 25: ( ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు వేన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి బయల్దేరి ఎంఆర్ఓ కు వినతి పత్రం అందజేసిన నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వల్లనే తంగళ్ళపల్లి మండలం అభివృద్ధి కాలేదని అన్నారు.మండలం లో బస్ స్టాండ్,ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కాలేజీలు,మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్చార్జి శీలం రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కోడం భవిత,ఇటికల మహేందర్, కలికోట కాళీ చరణ్, జంగం కిషన్, బోలగం భాస్కర్ గౌడ్, బక్కశెట్టి రాజు ,ముఖేష్ గౌడ్, కర్నే గణేష్, నాగుల శ్రీనివాస్, కట్కం మధుసుదన్ , పోకల శ్రీనివాస్, కట్ట తిరుపతి, సామల బాలమల్లేశం, ఆసాని లక్ష్మారెడ్డి ,నక్కా అశోక్, మీరుల ఎల్లయ్య , బోయ రమేష్, గొర్రె మహేష్, దాసరి రాజు, స్వామి, నందగిరి నవీన్, సిలివేరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో సీఎం పి ఎఫ్ పై అవగాహన

**గోదావరిఖని , ఆగస్టు 25(ప్రజా జ్యోతి)** :సింగరేణి ఆర్జీవన్ లో జీరో



పెండేన్సి,సిఎంపిఎఫ్,పెన్షన్ సెటిల్ మెంట్ కు సంబందించి సమీక్ష సమావేశం నిర్వహించారు.స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన సమావేశానికి గోదావరిఖని సిఎంపిఎఫ్ అడిషనల్ కమీషన్ గోవర్ధన్ ముఖ్య అతిధిగా హాజరై సీఎం పిఎఫ్ పై అవగాహన కల్పించారు.ఎన్.సి.డబ్యు.ఎ ఉద్యోగుల సిఎంపిఎఫ్,పెన్షన్ సెటిల్ మెంట్ కు సంబందించి సమస్యల పరిష్కార మార్గం,పెన్షన్ చెల్లింపు,పెన్షన్ సెటిల్మెంట్ పెన్షన్ల సవరణ,రివైజ్డ్ పెన్షన్ క్లెయిమ్‌లు.ఎన్.సి.డబ్ల్యు.ఎ ఉద్యోగులు అండ్ కాంట్రాక్ట్ వర్క్ మెన్ సిఎంపిఎఫ్ ఆడిట్ షీట్,కాంట్రాక్ట్ డ్రైవర్లకు సిఎంపిఎఫ్ నంబర్లు జారి సమస్య,కాంట్రాక్ట్ ఉద్యోగి మాస్టర్ డేటా సి-కేర్స్ (సి బి సి ఎ ఆర్ ఈ ఎస్) పోర్టల్‌లో అప్‌లోడ్ సంబందిత సమస్యల పరిష్కారం,కొత్తగా చేరిన ఉద్యోగులకు కొత్త సిఎంపిఎఫ్ కేటాయింపు,ప్రావిడెంట్ ఫండ్,ఉద్యోగుల పెన్షన్ తదితర విషయాల పై వివరించారు.త్వరిత గతిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి,ఏరియా సెక్యురిటి అధికారి వీరా రెడ్డి,డిప్యూటి పర్సనల్ మేనేజర్ వేణు,సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్,హనుమంత రావు,డిప్యూటి సూపరింటెంట్ వూట్ల దేవా చారి పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్,08 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో నిందుతుణ్ణి అదుపులోకి తీసుకున్న జిల్లా టాస్కోర్స్ పోలీసులు.**

**తెలుగు రాష్ట్రాల్లో నిందుతునిపై మర్డర్,దొంగతనం,చీటింగ్ కేసులు.**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**




**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 25( ప్రజా జ్యోతి )…….**
ఆంధ్రప్రదేశ్, ఈస్ట్ గోదావరి జిల్లా బిక్కవోలు మండలం వులుపల్లి గ్రామానికి చెందిన అంబటి రాంబాబు అనే వ్యక్తి తెలుగు రాష్ట్రల్లో ఆన్లైన్ గేమ్స్/స్టాక్ మార్కెట్ డబ్బులు పెట్టి పెద్దమొత్తంలో డబ్బులు పోగొట్టుకోగా ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని కాకినాడ లో 2019 సంవత్సరంలో ఒక ఇంటిలో దొంగతనికి పాల్పడగా అడ్డుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులను హత్య చేయగా అట్టి హత్య కేసులో రిమాండ్ కాకా,అనంతరం హైదరాబాద్ పట్టనికి మకాం మార్చి ద్విచక్ర వాహనాలకు పాల్పడగా గుంటూరు జిల్లా కి చెందిన మంద్రు నారాయణ అనే వ్యక్తి యూనిమని లో చేస్తున్న ఉద్యోగ నిమిత్తం 01-06-2025 రోజున సిరిసిల్లకి వచ్చి వెళ్లే దారిలో వెంట్రవుపల్లి గ్రామంలో టిఫిన్ చేయడానికి అగగా టిఫిన్ సెంటర్ ముందు వాహనం నిలిపి వెళ్లి టిఫిన్ చేసి వచ్చే సరికి వాహన లేనందున బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నారాయణ పిర్యాదు చేయగా బోయినపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా జిల్లా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్,టాస్కోర్స్ సిబ్బంది,బోయినపల్లి పోలీస్ సిబ్బందితో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని విచారించగా నాలుగు సంవత్సరాలు 22 ద్విచక్ర వాహనాలు దొంగలించనని,నాపై హత్య కేసు,చీటింగ్ కేసులు ఉన్నాయని ఒప్పుకోగా జిల్లా టాస్కోర్స్ పోలీసులు 08 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.మిగతా వాహనాలు కూడా త్వతలో రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్,ఎస్.ఐ లు రమాకాంత్, శ్రీకాంత్,సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, ఉమపతి, శ్రీనివాస్,మహిపాల్,శివ ఉన్నారు.

## ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కు ఏ ఎస్ఐగా పదోన్నతి

**బ్యాడ్జి తొడిగి అభినందించిన ఎస్ పి మహేష్ బి గీతే.**




**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు25 (ప్రజాజ్యోతి) :**
ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పాషా ఏ ఎస్ ఐ పదోన్నతి పొందారు.ఆయనకు జిల్లా ఎస్ పి మహేష్ బి గీతే తన కార్యాలయంలో పాషా కు బ్యాడ్జి అలంకరించి అభినందించారు.
పదోన్నతి పొందినా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా పాషా పనిచేయనున్నారు.ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**ఐక్యత తోనే అభివృద్ధి సాధ్యం**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాద్ రావు**





**సుల్తానాబాద్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**
పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గార్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్,వొద్ది ప్రసాద్ రావు లోకాపేట మాజీ సర్పంచు. కొక్కిరాల మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుల్తానాబాద్, ఎలిగేడు, కాల్వ శ్రీరాంపూర్, మండలాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్న కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఒక్కొక్క వర్షపు బొట్టును ఒడిసిపట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు కడెం చెరువుల ద్వారా ప్రజలకు రైతులకు త్రాగు సాగునీరు అందిస్తుంటే అవగాహన లేని మాజీ మంత్రి హరీష్ రావు కాలేశ్వరం మోటార్లను స్టార్ట్ చేస్తామంటూ మాట్లాడుతున్నారని అన్నారు. ఒక్కో బి ఆర్ ఎస్ మాజీ ప్రజా ప్రతినిధి అధికారం కోల్పోయిన అనంతరం మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్ లో పెడుతూ రైతుల వని ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ఎమ్మెల్సీ ఎమ్మెల్యేగా తమపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ..తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా తెలంగాణ సాధన కోసం కృషి చేశానని సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి జరగాలని గతంలో బిఆర్ఎస్ పార్టీతో పని చేశానని తిరిగి అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులు తమ సొంత ఆస్తులను పెంచుకునేందుకే ప్రయత్నించారు. తప్ప అభివృద్ధిని విమర్శించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలతో తాను అనేక సందర్భాలలో చర్చించారని రాహుల్ గాంధీ టీమ్ మెంబర్గా ఉండి పార్టీ ప్రతిష్టకు కృషి చేశానని పేర్కొన్నారు.. పెద్దల సభలు ఉన్న ప్రజా ప్రతినిధులు రాష్ట్రాల లో ప్రభుత్వాలు అభివృద్ధి చేపడుతుంటే సహకరించాలి తప్ప అడ్డుకోకూడదని బిజెపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలను పెండింగ్ బిల్లులను ప్రస్తుతం ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తాను పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిని రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారితో కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యతానని నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులుగా గెలిపించే విధంగా తోడ్పడుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు.అనంతరం పార్టీలో కలిసిన పడాల అజయ్ గౌడ్ మాజీ సర్పంచు %ర% మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు. కాల్వల నారాయణ చిన్నకలవల మాజీ సర్పంచు ఎరుకొండ మొండయ్య చిన్నకల్వల మాజీ ఉప సర్పంచు. జూపల్లి రాజేశ్వర రావు బొంతకుంటపల్లి మాజీ సర్పంచ్ . ఎర్రం బుచ్చి రెడ్డి మదరపు సాగర్ రావు తోడేటి బాలాజీ. తాడిశెట్టి సదానందం మాజీ ఎంపీటీసీ రాఘవపూర్ మాచర్ల శంకర్ గౌడ్గర్రెపల్లి పలు కుల సంఘాల నాయకులు, మాజీ వార్డు సభ్యులు వీరితో పాటు పలువురు టీఆర్ఎస్ బీజేపీ యువకులు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, పార్టీ శ్రేణులు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, సామ రాజేశ్వర్ రెడ్డి, గజవేన సదయ్య, , సురేష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, డి దామోదర్ రావు, పన్నాల రాములు, మండల రమేష్ సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజేఐజేయు నూతన కార్యవర్గానికి సన్మానం....మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్



**గంభీరావుపేట 25( ప్రజా జ్యోతి ):**
సమాజాభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర పనితీరు ప్రముఖమైందని మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ పేర్కొన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయు)2 గంభీరావుపేట నూతన కార్యవర్గం అధ్యక్షుడు అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షుడు బొంగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్ చారి, కోశాధికారి నారోజు నరేష్ చారి, సంయుక్త కార్యదర్శిలు పల్లె శ్రీనివాస్ బ్రహ్మాచారి అర్జున్ రెడ్డి, సలహాదారులు సిరిపురం అంజయ్య పెరియర్ రామస్వామి ఏడబోయిన శంకర్ రమేష్ గణేష్, కార్యవర్గ సభ్యులు ఎడబోయిన నారాయణ షేక్ షబ్బీర్ మిట్టపల్లి బాలరాజు భరత్ తోక దేవదాస్ లను అయన శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పత్రికలు అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తాయన్నారు. వాస్తవాలను తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలియజేయడం కీలకం కావాలన్నారు.

